క థా ని క

మగువ-మాయ

డాక్టరు నారాయణస్వామి భోజనా వంతరము ఒక చిన్ని నిద్ర తీసి, ఫాన్ క్రింద కూర్చుని పేపర్లు తిరగేస్తూ తెరవాడు. కాగితాల కట్టలన్నీ బైటికితీసి ఒకసారి ఎంచి చూసుకున్నాడు. ఆరు వందల డెబ్బయి రెండు పేపర్లు ఉండాలి. గాని ఎందుకనో రెండు తక్కువని పిస్తున్నాయి. అప్పటికప్పుడే ఆయన మనసు ఆదుర్దా చెందింది. తువాలతో ముఖము ఒక్కసారి తుడుచుకొని తిరిగి లెక్క పెట్టటము * మొదలు పెట్టాడు. ఇప్పుడు లెక్క సరిగానే ఉన్నదిగాని రెండు తక్కువని పించేసరికి- అబ్బ! ఎంత ఆదుర్దాపడ్డారో మనకు! ఆయన్ని తక్కగా పరిచేసే యాభైవరకూ ప్రత్యేకించి విడివిడిగా సర్దులు పెట్టాడు.

ఇదానికి యాభైకథలే ఎక్కువ దిద్దలను ఆయనకు వచ్చాయి. ఆ లెక్క ప్రకారము ఆ వూళ్లో కనీసము పది మూడురోజులు ఉండితీరాలి అదిగాక అంత డబ్బు ఖర్చుపెట్టి ఇంతదూరము వచ్చినతరువాత ఒకవారములోజులైనా వ్యవధిగా-హాయిగా ఉండకపోతే- పడిపడినకాలములో ఇంత బండచాకిరీ చేసి ఏం లాభము?

ఆ పేపర్లన్నీ అట్లా పేర్చిపెట్టుకొని, ఆవాటి పత్రికలు తిరుగవేసి, డాక్టరు స్వామి ఎర్రపెన్సిలు తీసుకొని పేపర్లను దిద్దటము మొదలు పెట్టాడు.

ఒక అరగంట అయిన తరువాత చూసిన పేపర్లను తిరిగి పెట్టెలో భద్రపరచి మళ్ళీ క్రొత్తవి అందుకొన్నాడు.

మూడుగంటల సుమారుకు గడితలుపు తప్పుడయింది. ఆయన తత్తరపాటుతో లేచి, దిద్దిన పేపర్లను పెట్టెలో పెట్టి ఇంకా చూడవలసిన వాటిమీద ఖద్దరు ఖండువా కప్పి ఎప్పటినుంచో తాను పత్రిక చదువుకుంటున్నట్టుగా చేతబట్టుకొని తలుపు తీశాడు. ఎవరు తలుపుకొట్టుతున్నారో ఎందుకుకొట్టుతున్నారోనని పండేహిస్తున్న ఆయనకు కాఫీఫలహారము తెచ్చిన పర్వతును చూడగానే మనసు కుదుటబడ్డది తెచ్చిన వస్తువుల వందుకొని తలుపు మూసుకున్నాడు.

సాయంత్రం అయిదుగంటలవరకూ అవిధముగానే పేపర్లను దిద్దుతూ- లెక్క పెట్టుకొనేసరికి ముప్పయ్యో అయినట్టు తేలింది. వాటిని విడివిడిగా పెట్టెలో సర్ది భద్రముగా పెట్టెకు తాళంవేసి, తాళపుచేతులను కోటు జేబులో భద్రపరచుకొన్నాడు

ముఖం కడుక్కొని చలువతోటీ, నీళ్ళుకుడతా ధరించి. కాళ్లకు అరుపెప్పులతో బయలుదేరబోతూ, తీరా మనసు కేమి తిట్టిందో-ఆ కుడితా విప్పి-మర్చు తీసుకొని దానిపైన కోటు వేసుకొన్నాడు గడికి గట్టితళము వేసి, వల్లగాలికి-పార్కువరకూ వెళ్లాలని కాలినడకనే బయలుదేరాడు

పార్కులో గడ్డిలానుమీద - ఒంటరిగా విశ్రాంతిగా అరగంట కూర్చునే సరికి విసుగుపుట్టింది. లేచి చెప్పులు వేసుకొని - అటూ ఇటూ చూసేసరికి పొడుగుగా ఉన్న భవనం లోనికి అందరూ గుంపులు గుంపులుగా పోతున్నారు వాళ్ళతో పాటు ఆయనా లోపలికి వెళ్ళి ఒక బల్ల ముందర కూర్చుని గోడలకు తగిలించబడిన నాయకుల చిత్రాలను చూస్తూ ఉండగా రెండుసార్లు సర్వరువచ్చి 'ఏం కావాలని' అడిగి వెళ్లాడు తీరా బల్ల ముందర కూర్చుని ఏమీ పద్దంటే తన మర్యాదకి భంగమనుకొని, మర్చుతీసుకొని రమ్మన్నాడు.

అంతలో గుంపులు గుంపులుగా ఆడబోర్లూ మగవాళ్లూవచ్చి కుర్చీలను ఆక్రమించుకున్నారు అందులో ఒకామె ధైర్యంగా వచ్చి డాక్టరు స్వామి బల్ల దగ్గర కూర్చుని సర్వరును పిలిచి తనకు కాలవలసిన వేవో ఆర్డరు చేసింది ఇదంతా ఆయన మర్చుతు త్రాగి గ్లాసు బల్లమీద పెట్టేఅంతలో జరిగింది ఆమె నిస్సంకోచంగా తొందర తొందరగా తినటం మొదలు పెట్టింది ఆమె తనకెదురుగా కూర్చోటంవల్ల ఆయన మొగమాట మనిపించి, తనదృష్టిని గోడలమీద ఉన్న చిత్రాలపైన పోనిచ్చి, చేతిలో ఉన్న కర్రను తిప్పతూ కూర్చున్నాడు అయిదునిమిషాల తరువాత సర్వరుగానే బిల్లు చెల్లించి అక్కడినుండి కదిలి వెళ్ళిపోయాడు చల్లగాలికి లానులో విశ్రమించాలనిపించి చెప్పులు విడిచి కూర్చున్నాడు

డాక్టరు నారాయణస్వామి భార్య ఇప్పటికి తిరోగమనిషి కాదు కాపురానికి వచ్చినప్పుడు అకాలానికి తగినట్లుగానే ఆమె వేషధారణ ఉండేది తరువాత తరువాత సంసారములో కూరుకుపోయి పిల్లలతో పతివ్రతమవుతూ ఉండటంవల ఆమెకు తన వేష భూషణాలు తిరిగితిరిగి కాలానుసారంగా మార్చుకొనటానికి అవకాశం చిక్కనే లేదు అదికాక కొన్నవల సంఖ్య లెక్కపైనబోర్డీ మనిషికాస్తకొట్టాల్యానికి లోబడిపోయింది డాక్టరు స్వామి ముగ్గురు పిల్లలు- పుట్టిన తరువాతనే విదేశాలకు వెళ్ళి పి హెచ్ డి డిగ్రీ తెచ్చుకున్నాడు ఆయన విద్యా సంపాదనము వాగరికత ఆయనవరకే గాని పుటుంబానికి చెందిలేదు కారణం ప్రత్యేకంగా -ఎత్తిచూపటానికి ఏమీ కనబడదు పిల్లలతో ఉదయాస్తమానమూ పెగిపోయే భార్యను ఆయన ఏ విషయానికీ తొందరపెట్ట దలవడు తన గడిని తన వస్తువులను తన పుస్తకాలను తానే స్వయంగా చూసుకొంటాడు తన గడికి కాళం వేసుకొంటాడు ఒక్కొక్కప్పారి ఆయన తన ప్రోగ్రాములను ఆమెకు తెలుపను కూడా తెలుపడు

డాక్టరు స్వామిఅయినా మరీ ఆధునిక వేషంలో ఉన్న స్త్రీలంటే ఏవగించుకొంటూనే ఉంటాడు బుగ్గలకు పెదవులకు రంగులు పూసుకొనే వాళ్లంటే ఆయన అదొకవింతగా చూస్తాడు ఎరటి పాడుగుపాటి గోళ్ళను చూడగానే చూరంగా జరుపుతాడు కాని ఆటోబుస్ దగ్గర కూర్చున్న ఆమెకుమాత్రము రూపం తక్కువైనా దక్కని దిద్దుబాటున్నది అదిగాక ఆయనను ఆకర్షించినది ఆమె చొరవతనము ఆమె ఒంటరిగా బయటికి వచ్చి ధైర్యంగా తిరుగుతుంటే ఆయనకు చూడముచ్చటైంది

ఆయనమనసు అకస్మాత్తుగా భార్యపైపు మళింది ఆమెకు- పాపము-ఆయన అభిరుచులను అడిగి తెలుసుకొనే తీరుబడేలేదు ప్రథమంలో ఆయనకు ఆమెను తనతో ఎక్కడికయినా తీసుకొని వెళ్లాలని ఉండేదిగాని- ఆ పిల్లలతో ఆమెపడే యమయాతనకు వెరచి- తనకోరికను తనలోనే లయింపజేసుకొనేవాడు అలా కొంతకాలమయే సరికి అసలు ఆ కోరిక కూడా నశించిపోయింది కాని ఎప్పుడైనా ఆయనకు వచ్చిన వేషధారణ ఏ స్త్రీ దగ్గరపైనా కనబడితే- పాపము- ఆ ప్యాయంగా చూస్తాడు కాస్త వాళ్లను పలకరించాలనీ- అభినందించాలనీ ఆయన రహస్యకుతూహలం

భావపరంపర ఆయన మెదడులో అలా పాగిపోతూ ఉండగా ఆయన కెదురుగా టేబిల్ దగ్గర కూర్చున్న ఆమె ఒయ్యారంగా కొంగు చేతికో పట్టుకొని- మెట్లు దిగి- లాను మీదుగా గేటువైపు దారితీసింది

ఆమె అలా వెళ్లినతరువాత ఆయన ఎంతోసేపు అక్కడే కూర్చున్నాడు ఎవిమిది గంటలయినట్లుగా గడియారము ఏ మూలనుంచో గంటలు కొట్టింది. అక్కడినుంచి బయలుదేరి కాలినడకతో తిన్నగా గడికి చేరుకున్నాడు

తన గది పరిసరాలను చూసినతరువాత-ఆయనదృష్టి అప్పటికి ఆమెవైపు నుంచి మళ్లీ- పేపర్లమీదికి ప్రసరించింది

అక్కడ ఉన్న మొదటివారంలో చాలావరకూ ఆయన అనుకున్నట్టుగానే పేపర్లను దిద్దగలిగాడు ఆయన దగ్గరికి తను పేపర్లు పోతాయంటేనే విద్యార్థులందరూ భయపడుతూ ఉంటారు విద్యార్థులు వ్రాసిన జవాబులను తాను యివ్వదలచిన మార్కులలో సరి సమానముగా తూచి యివ్వటమేగాని అరమార్కయినా ఎక్కువ యివ్వటం ఆయనదగ్గర లేదు ఎంత రహస్యంగా వుంచినా పరీక్షకు రెవరో విద్యార్థులకు తెలిసిపోతూనే ఉంటుంది పరీక్ష లయినదగ్గరనుంచీ విద్యార్థులూ, వారిపక్షాన పెద్దవాళ్ళూ పరీక్షకుల ఇళ్ళచుట్టూ తిరగినమాదిరి మామూలుగానే డాక్టరుస్వామి విద్యార్థులతో కలిసిమిడిగా మాట్లాడడు. అందులో పరీక్షకు డైరేక్టు చెప్పతిరంగాదు ఆ సంవత్సరం విద్యార్థులందరూ ఆయన పేరు చివగానే ముఖాలు దించుకున్నారు అన్నీ తెలిసిన పెద్దవాళ్లు కూడా 'నాలుగు మార్కులు వేయటానికి వీలుందా' అని అడిగితే ఆయనకు చాలా అసహ్యమనిపిస్తుంది 'దొంగతనం చేయటానికి వీలుందా' అన్నట్లు వాళ్ళమాటలలో ఆయనకు ధ్వనించేది

ఆయన ఆ సంవత్సరం పరీక్షకు పేపర్లు చేతికి వచ్చినతరువాత అమ్మాయికి సంబంధం చూస్తానని ఇంట్లో చెప్పి, పేపరి పెలవులలో కొంతకాలం కూమారులో గడపదలచి, ఎవరికీ తెలియకుండా వెళ్లాడు వెళ్లినచోట కూడా తా నెక్కడినుంచి వచ్చినదీ- సాధ్యమైనంతవరకూ ఎవరికీ తెలియకుండా కాలక్షేపం చేస్తున్నాడు

ఒకరోజు సాయంకాలము పార్కులో-లానుమీద కూర్చున్నాడు పేపర్ల బరువు తీరితేనేగాని - కాస్త పలుకురితో కూట్లాడి తన ఒంటరితనాన్ని పోగొట్టుకోవటట్లు లేదు. ఎక్కడ కూర్చున్నా మళ్లీమీద కూర్చున్నట్లుగానే ఉంటున్నది.

ఆయన మనసులో ఆకస్మికంగా ఆమె మెదిలింది ఎందువల్లనో ఆమె పార్కులో ఎక్కడా కనుపించటం లేదు రెండుదినాలయినట్లుంది ఆయన పార్కంతా కలయదిరుగుతూ- ఏమీతో చక-తనగది చేరుకుంటున్నాడు

ఆరోజు మాత్రం ఆమె విషయం ఆయన మనసులోకి బాగానే ప్రత్యక్షమైంది వల్లచుక్కల ఎరటి నినాన్ తీరికట్టుకున్నది బాని కీడైన రవికతోడుకున్నది జారుముడి మీద వాలుగంటే వాలుగే పూలు పెట్టుకొన్నది కనబడే కనబడని బొట్టు అంజనరహితమైన కన్నులు తీర్చిదిద్దిన అలంకరణ ఆయనకు చాలా ముచ్చటగా కనబడ్డది ఆమె ఒయ్యారంగా పడుతూ వచ్చి లానుమీద కూర్చుని అటూ ఇటూ చూసి వెళ్లే చూసి చేతి సంచిలో ఉన్న ఓలు స్వెట్టరు బైటికితీసి అల్లటం మొదలు పెట్టింది అస్తమించబోతున్న సూర్యుడు తన పసిడి కిరణాలను విరజిమ్ముతుంటే-ఆమె ముఖం ఆ కాంతిలో తళతళ మెరయసాగింది

ఆయనకండ్లు జిగాలు మన్నట్లయినాయి. వాలుగుసార్లు చూడటంవల్ల ఆయన కండ్లకు ఆమె బాగా పరిచయమైపోయింది. ఆమె వాలుగైన వేషధారణ-ఆమె చొరవతనము ఆయన ఘనసును బాగా ఆకర్షించినందువల్ల-హృదయంలో ఆమె అంటే యెంతో ఆప్యాయత ఏర్పడ్డది. వాచికంగాపలకరించకపోవటమే కాన్యా పరిచయానికి ఆటంకంగా ఉన్నది దానివల్లనే వారిద్దరి మధ్య పరిచయం ముందుకుపాగకుండా అక్కడి శేషిలించిపోయింది డాక్టరు స్వామి మీన మేషాలు ఎంచుతూ ఉండగానే క్రమంగా చీకటిపడి ఎనిమిది గంటలు కొచ్చింది

ఆమె చిరాలున లేచి తన సామానులన్నీ పంచీలో పెట్టుకొని మెల్లగా నడవటం ప్రారంభించింది. ఆమె అలా వాలుగుబారిల దూరం వెళ్లిన తరువాత ఆయనకూడా లేచి చెప్పులు వేసుకొని బయలుదేరాడు.

పార్కునుండి ఒక్కటే రోడ్డు తిన్నగా బయలుదేరి పరిగా డాక్టరు స్వామిగారి గడికి సమాంతరంగా రోడ్డు మలుపు తిరిగేవరకూ నడిచారు ఆమె ఆ మలుపుదగ్గర పందులోకి వెళ్లిపోతూ ఉండగా—ఆయన కోటివెంట అప్రయత్నంగా 'మీయిల్లు ఈ పందులోనే వారా?' అన్న మాట వచ్చేసింది

ఆమె వెనక్కు తిరిగిచూసి-తెల్లటి పళ్లను పైకి కనబడుతూ - 'మీదికూడా యిక్కడేవారా?' అన్నది ఒయ్యారంగా తల ఆడిస్తూ ఆమె అమాట అంటుంటే ఆయనకెంతో ముచ్చటనిపించింది

"ఆ! ఇక్కడే తగడి. మనం చాలా దగ్గరగానే ఉన్నాము సులభింగా కలుసుకోవచ్చు" అని ఆయన అంటుండగానే ఆమె తల ఆడిస్తూ వెళ్ళిపోయింది

పరీక్షలో గెలుపొందినంతటి ఆనందంతో డాక్టరు స్వామి మనసు గంతులు వేస్తుండగా ఆయన తన గదివి చేరుకొని ద్విగుణీకృతమైన ఉత్సాహంతో పేపరు దిద్దుకొన ఆరాత్రి పోయిగా నిద్రపోయాడు.

మరునాడంతా ఆయన పేపర్లు దిద్దుతూనే గడిపాడు సుమారు పాలుగంటల తరువాత లేచి బైటికి బయలుదేరాలని త్వరత్వరగా పనిచేసుకోవటం మొదలు పెట్టాడు.

అంతలో గడితలుపు చప్పుడయింది ఆయన ఆదుర్దాతో లేచి ఖద్దరు ఖండువా పేపర్లమీద కప్పేసి పైకి ఎవిూ కనబడటం లేదన్న నమ్మకం చిక్కిన తరువాత తలుపుతీశాడు సర్వరుకాఫీ తెచ్చాడేమో ననుకున్నా డాయన కాని తీరా తలుపు తెరచిన తరువాత ఆమె కంటబడగానే దిగ్భ్రాంతుడై పోయాడు! ఆమె తన గదికి వస్తుందని ఆయన కలలోనైనా అనుకోలేదు మొత్తంమీద సాహసమే చేసిందనుకొని 'రండి రండి' అన్నాడు

ఆమె అక్కడ నిలబడే "నేను బజారుకుపోతూపోతూ-మీగదియిక్కడే నేమోనని- ఊరికే తలుపుతట్టాను వెళ్లివస్తాను కొంచెం బజారుకు వెళ్లవలసిన పని ఉన్నదంటూ ఒయ్యారంగా అన్నది

"నేనూ వస్తాను నాపని అయింది బజారుకు వెళ్లాలని నేనూ అనుకుంటూనే ఉన్నాను లోపలికి వచ్చి అట్లా కూర్చుంటే నేను సిద్ధమవుతాను" అంటూ రెండు తలుపులూ తెరిచి ఆమె లోపలికి రాగానే ఒక తలుపు వేశాడు ఆమెను అక్కడున్న కుర్చీలో కూర్చోమని చేతితో సైగచేసి తా నొక కుర్చీలో కూర్చున్నాడు.

"ఎందాకాలమని యిక్కడికి వచ్చారా? ఈఊరు చాలా బాగుంటుందని అందరూ అంటుంటే నేనుకూడా చూదామని వచ్చాను రోజూ కొంత దూరం నడిస్తేగాని నాకు అన్నం అరగటం లేదు ఈఊళ్లో" అన్న తామె పాలుగుయాలలా చూస్తూ

"నడవలేకపోయినా నాకు ఆ బాధేమీ కనబడలేదు ఈ ఊరు ఎట్లా ఉంటుందో చూదామని వచ్చినవాడినే నేనూను పదిరోజులలో వెళ్లిపోవాలి" అన్నాడు వేలి ఉంగరం చూసుకుంటూ

"అయితే-మీది ఏ ప్రాంతం?" తెల్లటి పళ్లను బైటికి కనబడనిస్తూ ప్రశ్నించిందామె

ఆయన తాను ఛెప్పదలచుకొనని విషయాన్ని బ్రహ్మాండైనా ఛెప్పకుండా ఉండగలడు- "నేను ఉత్తరప్రదేశానికి వెళ్లాలి ఎండలు ఇక్కడ గడుచిపోతే నిశ్చింతగా వెళ్లవచ్చు" అన్నాడు ఎటో చూస్తూ.

"ఔత్తరాహులు పాధారణంగా డార్జిలింగు వెళ్లుతారేమోగా! మీ రింత దూరం వచ్చారేకో" అన్నది మళ్లీ నవ్వుతూ

అదివరలో ఆయన- ఆమె బాజాకు తనానికీ-చొరవతనానికీ మురిసిపోయాడు దీనితో ఆమె తెలివిగలదనికూడా అర్థమైంది దీని తరువాత ఆయనకు మురి మేము మరీ ఎక్కువైంది

ఇద్దరి సంభాషణా హిందీలో నడుస్తున్నది. భాషలోని జాతీయత స్ఫుటమైన ఉచ్చారణ ఆమె మాటల్లో చక్కగా కనబడుతున్నది దానికి ఆయన మరింత మురిసిపోయాడు

అంతలో తలుపు చప్పుడైంది డాక్టరుస్వామి లేచి నిలబడి మర్యాదపర్చుకొని తీరా తలుపుదగ్గరికి వెళ్లేసరికి తటాలున ఒక విషయం స్ఫురించింది అక్కడే ఆగిపోయాడు ఉన్నవాడు ఉన్నట్టుగా అవతలికి వెళ్ళితే తన గదిలో పరాయిస్త్రీని చూసిన అన్యక్తి ఏమనుకుంటాడు? తనను గురించి ఏమైనా అపోహలు పడతాడేమో! పోనీ- ఆమె కనబడకుండా తలుపు దగ్గరికి వేద్దామా అంటే మూర్తీభవించిన ఆయన నిజాయితీ అంతా ఆ పేపర్లను నిలువ కట్టడంలో నే ఉన్నది ఆ పేపర్లు పెట్టెలో వయినా కాకుండా విడివిడిగా ఖద్దరుశాలువ క్రింద పడిఉన్నాయి ఆయనపని ఇరుకున పడినట్లయింది బాగా ఆలోచించే వ్యవధైనా లేదు అంతలో బైట నిలువబడిన వారెవరో మళ్లీ చప్పుడుచేశారు.

'ఆడది! ఆ పేపర్లను ఒకవేళ చూసినా ఏం చేయగలదు? ఆమె కేం తెలుస్తుంది? ఊరికే తన భయము గాని!' డాక్టరు స్వామి మనసును తెమ్మదిపరచుకొని-మెల్లగా తలుపులను దగ్గరగా వేసి బయటికి వెళ్లి చూశాడు. ఎవరో క్రొత్తవాడను కున్నాడుగాని తీరా మా చేపరికి- బాగా తెలిసినవాడే-పాటి పరీక్షకుడు

"మీరు ఇక్కడికి వచ్చి ఎన్నాళ్ళయింది?"— అడిగాడాయన

"అబ్బే! ఎన్నాళ్ళో కాలేదు తిన్న వెఱనుకోండి" అన్నాడు తల తిడుకుకుంటూ

"అయితే యీ వేసవికాలమంతా ఇక్కడే గడుపుతారా?" అన్నాడాయన

"ఉహూ! నేను రెండురోజులలో వెళ్లిపోవాలి" అన్నాడు డాక్టరు స్వామి.

అతరువాత నిలువబడే మరో అయిదు నిమిషాలపాటు ఇద్దరూ మాట్లాడారు మరువాడో మూడవవాడో తీరికి కలువవచ్చునని అనుకున్నారు

ఆయనను పంపివేసి లోపలికి వచ్చిన డాక్టరు స్వామి దృష్టి ముందు పేపర్లపైన పడ్డది అవి యథాపూర్వకంగా ఖద్దరు శాలువక్రింద నే ఉన్నాయి ముడతలులేకుండా ఆయన కప్పినట్లుగానే బట్టకప్పిఉన్నది తరువాతి ఆయనదృష్టి ఆమెపైన ప్రసరించింది ఆమెకూడా కాలైనా కదిలించినట్లు లేదు తాను వెళ్లేటప్పుడు ఎట్లాకూర్చున్నదో అట్లాగే కూర్చుని పత్రికలోని ప్రకటన బొమ్మలను చూస్తున్నది.

ఆయన తన కుర్చీలో కూర్చుంటూ ఎవరో-తెలిసిన ఆయనే వచ్చాడు ఎవరూ తెలియని ఊళ్లో నాలుగురోజు లుండిపోదామని నేను యింకెదూరం వచ్చాను లేకపోతే మీరు చెప్పినట్టుగా ఏడార్జిలింగో వెళ్ళకపోయినానా?" అన్నాడు తరువాత ఇద్దరూ కాలసిన బట్టలే వైనా పెట్టెలోనుంచి తీసుకుంటే పేపర్లు ఆమెకంట బడతాయేమోనని- ఆలాగే చెప్పలతో బయలుదేరి గడితాళం భద్రంగా వేశాడు

ఆమె మొదట్లో ఆయనతో అన్నట్లుగాను-ఆయన తనకుకూడా ఏదో ఎని ఉన్నదన్నట్లుగాను బజారువైపు వెళ్లటం ఇద్దరూ మరచినట్లున్నారు. తిన్నగా పార్కువైపు నడచి-రెస్టారెంటులోకి వెళ్లి చెరి ఒక డ్రింకు తీసుకొన్నారు

గడ్డిలానులో కూర్చుని అయిదునిమి

(11వ పేజీ చూడుడు)

రచన

సి. నారాయణరెడ్డి

మానవతా

తరతరాల క్రిందటి
చరిత్రల ఊహల కందని
"సెందర్ థర్ భూఖండాన,
ఏవ' భువంలో ఇంచుకంత తొలగిచూచిన
మానవతా!

ఇలా గర్భకోశంలో
జీర్ణమైన జావామిషి
పాలవలక రేఖల్లో ప్రతిఫలించిన
మానవతా!

కిరణశకలం చొరలేని
'ఎస్కిమోల హిమకుటీరాల్లో కుక్కించిన
మానవతా!

శత సహస్రాబ్దాలనుండి
గతానుగతికంగా కట్టిన
జగద్వలయ చలనం ఫలితంగా —
మంచులు నాటుకొన్న
మానవుని మేధామండలంలో విజృంభించిన
పరిణామాగ్ని జ్వలనం ఫలితంగా—
మొన్న మొన్ననే పశుత్వపు
పొలిమేరలు దాట గల్గినావు
మానవతా!

జిహ్వన పెచ్చు పెరిగినకొద్ది
విజ్ఞానం వేళ్లు తన్నినకొద్ది
జగత్తునుండి తండ్రిబిందానికి
రహదారులు తీసే
రహస్యాల్ని శోధించడానికి
తహ తహ ఎదురుతున్న నాగరికతా జీవి!
అణువణువున అణుగారిన
ఘనశక్తుల కనుక్కోవడానికి
మెదళ్లను చిదగ్గొడుతున్న నేటిమనిషి!
పీదిక్కే పదం కదలించిన
వెనక్కి వెనక్కి తూడ్చబడుతున్నాడు
పశుచిహ్నాలు తిన్నగా నశించినా
ఇంకా పీ పీడల్ని స్పృశించలేదు
పీ నిర్మలనేత్రాల్లో
అహింసామూర్తులు
నెత్రుచారల చిత్రించక తప్పలేదు;
పీ శీతలవదనాంగణంలో
తన్మీకృతభవనరాశాలు
విశ్వసదూషదనుల
విగుడించకతప్పలేదు
పీ నిశ్చలహృదంతరాళంలో
నిశాదికలవిలయాగ్నిజ్వాలామోహలు
నివదించక తప్పలేదు
ఐనా పీ జీవాధారం సంస్కృతి
అందులోనే వుంది పీ విస్తృతి
"న్యూయార్కు" నగర 'గగనసౌధ
శిఖరదృశ్యాలకన్న
అజంతాకుడ్యాంతర
శిల్పసుందరి జీవలాస్యాలు
పీ నిత్యవికాస విదర్శనాలు
పీ సత్యస్వరూపదర్శనాలు
మానవతా!

పొగచూరిన—
తలదిగజారిన—
'నల్లమనిషి' నాల్లో నక్కియున్న
మానవతా!

పరమాణువుగుండెచెరలో ఉరివడి
ఊపిరాడక ఉక్కిరిబిక్కిరౌతున్న
మానవతా!

'క్రిమినాబు'ల గరళకరాళ
దంష్ట్రాయుగ్మంలో నొక్కువడ్డ
మానవతా!
పీకు విముక్తి యెన్నడో కాదు;
మరెన్నడు?
మనిషి మనిషిని మనస్సు మనస్సును
ఎరస్పరంగా పరిశీలించు కున్నానాడే
దురీజలాలనుండి విరివిగా సృష్టించిన
విద్యుత్ కీలలతో
విశ్వమానవం తన్నుల వెలిగించిన్నాడే;
నల్లవావి చర్మం క్రిందగా
అరుణా రుణ రుధిరం ప్రవహిస్తుందని
వర్ణాహంకారులు
తొలిసారిగా తెలుసుకున్నానాడే
అణుజాలంనుండి అమృతం నిండిన్నాడే
పీకు విముక్తి
మానవతా!
పీకు విముక్తి

విశ్వసాహిత్యంలో కవిత

ఉపోద్ఘాతమే మాట్లాడడంకన్న పాడడం శ్రోతల్ని అధికంగా ఆకర్షిస్తుంది ఎదుట తిరిగే మనుషులకన్న చిత్రంలోన రూపాలు ప్రజల్ని మిక్కిలి హర్షింపజేస్తాయి వచనంకన్న పద్యం పాఠకుణ్ణి అమితంగా కదలిస్తుంది అందుకే నేమో లలిత కళలు మూడే మూడు త్రిపుటిగా మిగిలిపోయినై వీటిల్లో గానం నివదింతో మునిగిపోతుంది చిత్రం ఎక్కువ సేపు రసాన్ని ఊరించలేదు కవిత్వంలో పైరెంటికన్న స్థిరత్వం ఎక్కువ గానంలో లేని అర్థప్రతిపత్తి ఇందులో వుంది చిత్రంలో లేని శబ్దం దీనిలో వినిపిస్తుంది అందుకే కవిత్వం అక్షరం అంటారు అక్షరమైనది బ్రహ్మబ్రహ్మానంద సబ్రహ్మచారియే రసానందం రసానందం ఉత్తమకవితమంచి మాత్రమే కలుగుతుంది బ్రహ్మానందం రసానందంకన్న ఏ కాస్త ఒక మెట్టు ఎక్కువ అందుకే ఉత్తమోత్తమైన వేదాంతులు కూడా నిగూఢభావబోధనానికి కవితను ఆలంబనగా తీసుకున్నారు నాస్తికులైన సమసమాజవాదులు కూడా కవితలోని రసానందాన్ని కాదనలేరు తమ ఆదర్శాలను కవిత్వపు పాంచాలలో పోతపోయవచ్చునని వారికి గట్టినమ్మకం

ఈ రకంగా లలితకళల్లో శ్రేష్ఠతమమైన కవిత్వం విశ్వసాహిత్యసింహాసనం మీద మహారాజువలె కూచుని వేద కాలంనుంచి చేటిదాకా ఏకచ్ఛత్రాధిపత్యం చలాయిస్తున్నది.

కొందరి మతం యేమంటే-కవిత్వం భావమీద ఆధారపడ్డంవల్లా, జగత్తులో లక్షోపలక్షల భిన్న భిన్న భావులు వుండడంవల్లా లలితకళల్లో శ్రేష్ఠతమ స్థానం కవిత్వానికి లేకుండాపోయిందనీ, గానానికీ చిత్రలేఖనానికీ, భాషా బంధం అంతగా లేకపోవడంవల్ల ఇవి సర్వజనజన్య అవగాహనయోగ్యములనీ వీరివాదం నిజమే అయివుంటే వీళ్లో విశ్వత్యాగరాజులకన్న షేక్స్పియర్ కాళిదాసుల కింత పేద్దత్వం ఎక్కడి నుంచి వచ్చింది అని ఎదురుప్రశ్న నూటిగా వేయవచ్చును ఈవాదు కూడా 'పికాసో' వంటి చిత్రకారుల కన్న 'ఇలియెట్' 'విరోడాబాల్జో' వంటి కవులే ఎక్కువగా లోకానికి పరిచయం

ఏతావతా లలితకళల్లో గానం, లలితకళల్లో కవిత్వం పైచెయ్యి చిత్రంకన్న కవిత్వం ఒక మెట్టుపైన వున్నదనడం నిర్వివాదాంశం అయితే పైరెండు లలితకళలూ ఇంతి మాత్రాన తృణీకరింపబడినవనిగాని, వాటికి విలువ తగ్గిందని గాని కళలోలేని ఎన్నడూ అనుకోలేదు

భిన్న భిన్న భావులను కవిత్వం ఆశ్రయించుకుని వుండవలసివచ్చినా మహాకవులూ, మహాకవితా యావజ్జగజ్జనానికీ ఇట్టే పరిచయం అయిపోవడం ఆశ్చర్యకరమైన విషయం దీనికి అనేక భాషాపాండితి గల అనువాదకులు స్తుతిపాత్రులు ఈ అనువాదకులు కేవలం దుబాసులవలెనో ట్రాన్స్ లేటర్లవలెనో ఊరూ పేరూ లేకుండా అంతరించిపోలేదు సరికదా వీరూ మహాకవులై ప్రజల మన్ననల నందు, చరిత్రప్రసిద్ధులైనారు మనకు ఫిట్ గెరాల్డ్ పరిచయం అతని విఖ్యాతి పారసీకమహాకవి ఓమర్ ఖయ్యాం దివ్యగీతానువాదం వల్లనే కీ॥ శే॥ దువ్వూరివారు ఫిట్ గెరాల్డ్వలె విఖ్యాతివారించగలిగినది 'పానశాల' వల్లనే వారి ఇతర రచనలకేకం వుండుగాక ప్రతిపత్తికూడా రామిరెడ్డి అనగా 'పానశాల' యే మొదట జ్ఞాపకం వస్తుంది పీరుగాక కవిత్రయం వారు, ఆంధ్రసైధకర్త శ్రీనాథుడు, పోతన్నగారు సంస్కృతమహాపురాణాల్ని కావ్యాల్ని అనువదించి మహాకవులైనారు దీన్ని బట్టి కొందరికేం ఒకటికి మించిన భాషల్లో పాండితి కలిగిన కవులకే వినక మిక్కిలి గౌరవం వుండడానికి గూడా కారణం ఇదే నేమో అనిపిస్తుంది తమ భాషకాక ఇతరభాషలోని దివ్యకవితను తమ జనానికి అందజేయడం నిజంగా గొప్ప విషయమే, అయితే కేవలం అనువాదకవితయే కవిత కాదు హృదయాలు ప్రేమతో పొంగులెత్తి వానిలోనుండి జలలు గా సహజసిద్ధంగా వెలువడిన సహజరమణీయ జానపద గేయజాలం నుండి మహాపండితులై, వ్యాకరణ అలంకారాదిశాస్త్రనిష్ణాతులైన కవిశేఖరుల లక్షణలక్షితి కావ్యాల దాకా కవిత్వం ధారాళంగా ప్రవహించింది అందుకే జానపదభాషలో పాదిగిన "యెంకిపాటల్ని" శిరసావహించడంతోపాటు కవితాశిల్పంలో భాషా భూషణాలతో విరాజిల్లె 'కృష్ణపక్షా'ల్ని గౌరవిస్తున్నాం

కవిత్వంలేని కావ్యం

ఇంతి దర్పించిందగా లేదివ విషయం కవిత్వం నియమనిర్బంధాలకు సంబంధించని యేదో అతీతమైన విషయంగా తోస్తుంది పద్యాంగములూ అందంగా వున్నా, చక్కని దుస్తులు ధరించినా హృదయంలేనివాణ్ణి చూచి వర్ణించవట్టు కావ్యశాస్త్రసమ్మతమైకూడా కవిత్వం లేని కావ్య మనబడేదాన్ని బదిలి అనందించలేము అది పట్టి కపరత్తువలెనో, కవాతువలెనో వుంటుంది

మొత్తంమీద కవిత్వం యేదో అపూర్వమైన విషయంగాను సామాన్యడికి అతీతంగాను అందుబాటులో లేనిదిగాను కనిపిస్తుంది. కాని, నిజం అలాంటిదైతే అట్లా గారు కవిత్వానికి మూడు ప్రధానమైన హంగులుండాలని కొందరి వాదం (1) స్పందించగల హృదయం, (2) ఊహించగల శక్తి, (3) బాగా రాటుదేలిన రచనాశక్తి ఈ మూడూ మంచి స్థాయిలో వున్నప్పుడే కవిత్వం సంపూర్ణరూపంలో బయల్వెడలుతుంది ఒక పెద్ద ఇడ్లీ ఎన్నడో ఒకనాడు తినకు ఒక పద్యం రాయాలనిపించి మొదలు పెడితే, లేక

రచన:

శ్రీ దాశరథి

ఒక మంచి పండితుడు ఒక వర్ణనం చేయదానికి పూనుకుంటె పైమూడింటిలో ఏదోవొకటి తప్పకుండా లోపించి కవిత్వం చదికిలబడి పూరకుంటుంది అసలు పద్యం ఎవడు పడచినా వ్యావిభోగల సుఖంవలెకాక చాకలి వాని గార్దభంవలె వడుస్తుంది

కాళిదాసాదుల హృదయాలు

మహామహులైన కాళిదాసాదులు నవనీతకోమలమైనవేకాక బాగా బిగించిన వీణతీగలవంటి హృదయాలు కలవారు. వాటిమీద ఏ పలచని గాలితరంగం తాకినా మ్రోగుతైతే ఏ చిన్ని అనుభూతి కలిగినా వ్రేగదిస్తై వారిశేషుషి అశేషమైనది వారు యెంత ఎత్తుకైనా, ఎంత లోతుకైనా ఊహించగలరు ఈ రెండుకాక వారి కలం కడునిశితమైనది తమ అనుభవాన్ని అందుకోలేక పోవచ్చును సౌందర్యానికి నలుపూ తెలుపూ అంటూ లేనట్లు కవిత్వానికీ రంగులూ, రాగాలూ ఏమీలేవు కవిత్వం అద్దం వంటిది అందులో చిరుక్కుంటే మనమే కనపడతాము కవిత్వానికిప్రత్యేకమైన ఆకారం ఏమీ లేనే లేదని చెప్పవచ్చును

విరహియైనవాడు జగమంతా విరహబాధా దగ్ధంగా చూస్తాడు ప్రియాసంయుక్తుడు జగమంతా ప్రణయమయం గా త

పది సంవత్సరాల ప్రజా సేవ

(3 వ పేజీ తరువాయి)

క్పే ఉద్దేశంతో పరిషత్తు తరపున ఆచార్య శ్రీ తిక్కిశెట్ల వీరభద్రుడు, శ్రీ యుత హనుమంతరావు శ్రీ ఎన్ వి రోత్తమరెడ్డి (గోలకొండ పత్రిక సంపాదకులు), శ్రీ దివులపల్లి రామానుజరావు (పరిషత్తు ఉపాధ్యక్షులు) గారలతో కూడిన ఒక ప్రతినిధివర్గంవారు అప్పటి విద్యాశాఖా మంత్రియగు శ్రీ జాషోంబేరాజ్ బహదూర్ ను కలుసుకొని పంత్రపదింపులు జరిపారు ప్రతినిధివర్గం వారు ప్రాంతీయ భాషల ప్రాధాన్యత విషయమై జరిపిన చర్చలకు మంత్రి గారు సంతృప్తి చెంది, హైస్కూలు తరగతులవరకు ప్రాంతీయభాషలైన తెలుగు, మరాఠీ, కన్నడములలో విద్యాబోధన జరుగవలెనని ఉత్తరువులు జారీ చేశారు పరిషత్తు ఈ విధంగా ఒక ఆదర్శాన్ని సాధించడంలో విజయం పొందింది.

ఆ తరువాత ఇదే ప్రతినిధివరంవారు ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుని సందర్శించి సమాలోచనలు జరిపారు తత్ఫలితంగా విశ్వవిద్యాలయ లోధనలో కూడా ఏదైని ఒక ప్రాంతీయభాషనుగాని, లేక ప్రాచీన భాషలలో ఒకదానినిగాని నిర్బంధపు నీయ భాషగా చేయడానికి ఉపాధ్యక్షులు అంగీకరించారు

హైదరాబాదుకు భారత ప్రధాన మంత్రి రాక సందర్భంలో ప్రాంతీయ భాషలను నిర్బంధపు నీయములు గా చేయడమేగాక కాలేజీవిద్యయాపత్తూ ప్రాంతీయభాషలలోనే గరపడానికి ఏర్పాట్లుచేయగలమని ఉపాధ్యక్షులు ప్రకటించారు అయితే ఏ కారణాల చేతనోగాని ఈ వాగ్దానాన్ని వారు సరవెర్చకపోవడం విచారకరమైన విషయం అంతట ఈ ప్రతినిధివర్గం మరల శ్రీ మాడపాటి హనుమంతరావుగారి నాయకత్వాన ఉపాధ్యక్షులనివద్దకుపోయి వారి వాగ్దానాన్ని చెల్లించవలసిందిగా కోరడమైనది ఈ పర్యాయం మీకు అశాభంగం కలిగించనని వారు ప్రతినిధివర్గంతో చెప్పారు ఉస్మానియా విశ్వవిద్యాలయ నిర్వహణలో తీవ్రమైన సంస్కరణలు రావడం అవసరమనీ, విశ్వవిద్యాలయ వ్యవహారాలను విచారించడానికి ఒక కమీషనును నియమించాలనీ పరిషత్తు దృఢంగా విశ్వసిస్తున్నది ఆ కమీషనువారు చేసిన సిఫారసులను ఆమోదించి అమలుజరపాలని పరిషత్తు కోరుతున్నది ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని కేంద్రప్రభుత్వం స్వాధీనంచేసుకొని దానిని హిందీ విశ్వవిద్యాలయంగా మార్చడానికి పరిషత్తు పూర్తిగా వ్యతిరేకిస్తున్నది —

ప్రజాభాషలో ప్రభుత్వ వ్యవహారాలు

రాష్ట్రపరిపాలనలో ప్రాంతీయ భాషలకు విధిమాత్రం స్థానంలేదు జనాభాలో సూటికి 90 మంది ప్రజలు తమ కష్టనిష్ఠురాలను తమ మాతృభాషలో పాలకవర్గంవారికి నివేదించుకొనే భాగ్యంలేదు ఈ ఆటంకాన్ని తొలగించడానికి పరిషత్తు ఆందోళన జరుపుతున్నది క్రిందికోర్టులలోను, ప్రభుత్వ జిల్లా కార్యాలయాలలోను ప్రాంతీయ భాషలే ఉపయోగింపబడవలెనని పరిషత్తు కోరుతున్నది

రాష్ట్రపతికి విజ్ఞాపన

1951 ఆగస్టు 30 తేదీన రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాదుగారు హైదరాబాదుకు విచ్చేసిన సందర్భంలో పరిషత్తు ప్రతినిధివర్గం ఆయనను కలుసుకొని పరిషత్తు కార్యకలాపాలను వివరించునట్టి విజ్ఞాపన పత్రమును నొకదానిని వారికి సమర్పించి ప్రభుత్వ సహాయం కోరింది

వైజ్ఞానిక కార్యకలాపాలు

1950 నవంబరులో మహారాష్ట్ర, కర్నాటక సాహితీసంస్థల సహకారంతో పరిషత్తు హైదరాబాదు నగరంలో సంస్కృతి సంగమోత్సవమును జరిపింది రాష్ట్రంలోని మూడు ప్రాంతీయ భాషల సమ్మేళనం గంగా, యమునా, సరస్వతీనదుల త్రివేణీ సంగమాన్ని స్మరింపజేసింది అఖిలభారతి సాంస్కృతిక మహాసభ 1951 మార్చి నెలలో ఢిల్లీలో జరిగింది పరిషత్తు కార్యదర్శి శ్రీ పులిజాల హనుమంతరావు ఆ మహాసభలో పాల్గొన్నారు పరిషత్తు అధ్యక్ష కార్యదర్శులు అఖిల భారతి సంస్కృతి సంగమోత్సవసభకు వ్యవస్థాపక సభ్యులుగా ఎన్నుకోబడ్డారు ఈ యేడుకూడా సాంస్కృతిక ఉత్సవాలు హైదరాబాదులో జరుపబడినవి పరిషత్తుకూడా వాటిలో ముఖ్య భాగస్వామిగా పాల్గొన్నది

రాష్ట్రంలో అనేక ఆంధ్ర సాహితీ సంస్థల స్థాపనకూ, అభివృద్ధికి పరిషత్తోడ్పడింది లక్ష్మణరాయ పరిశోధక మండలి కార్యకలాపాలను పరిషత్తు పునరుద్ధరింపజేసింది పరిషత్తు సహకారంతో తెలంగాణా అభ్యుదయకవి

బాలచంద్రుడు నినెరియా
గుంటూర్లో ఈనెల 17 మిత్రులు వ్యాపారం ఊపువెయును మీ పిల్లల్కుంపె తప్పిస్తుంది ఫిల్టరీయుంది (పం రా వి)

ఆధ్యాత్మిక ప్రచురణల
'బహుముఖీన'
శ్రీ వాసు దేవ గ్రంథమాల
అలపాడు గుంటూరు జిల్లా

తెలంగాణాలోని తెలుగు పత్రికలు

(3 వ పేజీ తరువాయి)

వాడకువచ్చి అర్వటినుండి ఆంధ్రవాణి యను పత్రిక నొక సంవత్సరముపాటు వడిపిరి శిర్మగారు పత్రికా రచనా సమర్థులేగాని ఆర్థికదుస్థితిచే పత్రిక ఆగిపోయెను

'శోభ'

శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు ఇంచుమించు 1937 లో శోభ యను మాసపత్రికను వరంగలునుండిప్రకటించారు అది యుత్తమముగా నుండెను కాని ఒకసంవత్సరము తరువాతి ఆగిపోయెను మరల 1950లో పునరుద్ధరింపబడి హైదరాబాదునుండి వెలువడుచున్నది

శ్రీ శ 1945 లో సికింద్రాబాదునుండి తరణి అను మాసపత్రిక వెలువడి సారస్వత జ్యోతిష విషయాలను గురించి ప్రచారమొకవత్సరము పాటు చేసి ఆగిపోయినది

ఆంధ్రమహాసభ కమ్యూనిస్టుల చేతులలోబడిన కాలములో ఆంధ్రకేసరి అను వారపత్రిక యించుమించు నొక సంవత్సరమువరకు వడిచి ఆగిపోయెను

పోలీసు చర్యకుపూర్వము హైదరాబాదు స్టేటుకాంగ్రెసు ప్రజాపోరాట కాలములో విజయవాడనుండి శ్రీ తాళ్ళూరి రామానుజస్వామిగారి సంపాదకత్వమున "సారథి" యను వారపత్రిక వెలువడి పోలీసుచర్య తరువాతి కూడా హైదరాబాదునుండి ప్రచురితమై విశేషప్రచారము గాంచినది కాని ఆర్థిక కారణాలచే ఈ పత్రిక ఆగిపోయినది

హైదరాబాదు ప్రభుత్వప్రకటనలు కొన్ని తెలుగుపత్రికలు నడుపబడెను అందు ముఖ్యమైనవి సమాచారశాఖవారి "హైదరాబాదు సమాచారము" అది పక్షపత్రికగా నుండెను పోలీసు చర్య తర్వాత దాని స్వరూపముమారి ఉత్తమ పత్రిక యయ్యెను. కాని గోర్వాల కమిటీ దాని వాపిపేయించెను ప్రభుత్వ సహకారసంఘం వారును, విద్యాశాఖవారును మాసపత్రికలనడపిరి మరియు కో-ఆపరేటివ్ యూనియన్ వారును నొకమాసపత్రికను నడిపిరి అవన్నియు పాగిపోయినవి

సమీక్ష

నాకు తెలిసినంతవరకు నిప్పటి పత్రికలపేర్లు తెలిపినాను పత్రికలు తొందరతొందరగా వెలువడును అదే తొందర తొందరలో మాయమగుచుండుట కొన్ని స్మృతిపథమున నుండకపోవచ్చును 1914 నుంచి 1951 వరకు తెలంగాణములో వెలువడిన పత్రికలను చూచిన 28 ఎండింకే అర్ధవారపత్రికయు, అయిదేండ్లు రెండు వారపత్రికలను మూడేండ్లొక మాసపత్రికయు నొక వారపత్రికయు రెండేండ్లు రెండు దినపత్రికలు పాగియాగిపోయినట్లు విశేదమైనవి తక్కిన పత్రికలలో పగముబంతు యేడాదిలోనే యాగిపోయెను ఇపుడు పాగుచుండిన తెనుగుపత్రికలలో దేనికిని 1000 కి మించిన చందాదారు లుండి పటుల కానరాదు ఈ పత్రికలు తెలంగాణాప్రజల నాకర్షింప జాలినవి కావనుట కనబడుచునే యున్నది ఆంధ్ర వారపత్రికలో కథలు సినిమా విలాసినులు బొమ్మలు పూర్తిగా నుండుట మొదలు పెట్టిన తరువాత తెలంగాణమున నెన్నెన్ని ప్రతులు వ్యయమగునో అంతేమాత్రమే తెలంగాణా తెలుగుపత్రికలు అమ్ముటలేదు ఆంధ్రప్రభకు, ఆంధ్రపత్రికకు రెంటికిని కలసి పదిహేను వేలవరకు తెలంగాణలో చందాదారులు కలరు కావున మనము పత్రికల పెంతి అభివృద్ధిచేయ వలయునో, యెంతి ఆకర్షణీయముగా ముద్రింపవలయునో, యెంతి సంపాదకత్వ అరతి సంపాదించుకొనవలెనో యెంతటి ఆర్థికపుష్టి కలిగి యుండవలెనో, యెంతి పట్టుదల కలిగి యుండవలెనో సంపాదక మహాశయులు బాగుగా ఆలోచించుకొంటరుగాక

దాశరథి అధ్యక్షుడుగా తెలంగాణా కవయితలసంఘం 1951 లో ఏర్పడింది నూతన కవయితలకు ప్రోత్సాహమిచ్చి, సాహితీ స్రవంతిని జీవనదిగా ప్రవహింపజేయడమే ఈ సంస్థ ప్రధాన ధ్యేయమై యున్నది.

పరిషత్తు కార్యనిర్వాహకవర్గం

1 శ్రీ దేవులపల్లి రామానుజరావు బి ఎ, ఎల్ ఎల్ బి.—అగ్రాసనులు, 2 శ్రీ యం రామప్ప, మునిసిపలకమిషనర్—ఉపాధ్యక్షులు, 3. శ్రీ యస్ వి రోత్తమరెడ్డి, యం ఎ. గోలకొండ పత్రిక సంపాదకులు—ఉపాధ్యక్షులు, 4 శ్రీ పర్వతం వెంకటేశ్వరరావు, హెచ్ పి యస్—కోశాధిపతి, 5. శ్రీ పులిజాల హనుమంతరావు—ప్రధాన కార్యదర్శి, 6. శ్రీ దాశరథి కృష్ణమాచార్యులు, శ్రీ గడియారం రామకృష్ణశర్మ—సహాయ కార్యదర్శులు

కార్యవర్గ సభ్యులు

శ్రీ ఆదిరాజు వీరభద్రరావు, శ్రీ వేదాంతాచారి యం ఎ, శ్రీ పల్లా దుర్గయ్య యం ఎ, శ్రీమతి కొండా కేశవంతిలా దేవి ఎం బి బి యస్, శ్రీమతి ఇల్లిందల సరస్వతీదేవి, శ్రీమతి సంగం లక్ష్మీబాయి యం యల్ ఎ, శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి శ్రీ యస్ కె. రావు అడ్వొకేటు, శ్రీ కె వెంకటరమారావు యం యల్ ఎ, శ్రీ కె వి కేశవులు, శ్రీ కె గౌతమరావు ఎం ఎ, శ్రీ డి శ్రీనివాసరావు శ్రీ నవటపల్లి హనుమంతరెడ్డి, శ్రీ దురి శంకర లింగం శ్రీ వి నరసింహారావు అడ్వొకేటు

మగువ: మాయ

[2 వ పేజీ తరువాయి]

మేలపాటు ఉబుసపోయిన కబుర్లు చెప్పుకొన్నారు ఊలుస్వెట్టరు కుట్టటం దానిపొందిక అందము ఆమెశ్రద్ధను అభిరుచులను పొగడటం డాక్టరుస్వామి మరువలేదు చీకటి పడేవరకూ ఉండి తరువాతి ఇద్దరూ లేచారు దారిపొడుగునా సినిమాలనుగురించి డ్యాన్సులను గురించీ ఏవేవో మాట్లాడుకొన్నారు నవ్వుకొన్నారు చివరకు ఇద్దరూ చీలిపోయే సమయం వచ్చింది 'రేపు కలుసుకుందా'మని ఇద్దరూ ఒక్కసారే బైటికి అనేశారు ఉత్సాహం కొద్దీ

ఆమె రూనాడు డాక్టరు స్వామి మామూలుగా కాకుండా భోజనానికి ముందూ తరువాతి కూడా ఇనుమడించిన ఉత్సాహంతో పేపర్లు దిద్ద గలిగాడు

ఆ పాయంకాలం ఆమె వచ్చేవరకూ తనపని చూసుకుంటూ తరువాతి లేచి బైటికి బయలుదేరి పోవాలని ఆయన సంకల్పించుకొన్నాడు

పాయంకాలం అయదు ఆరు గంటలుకూడా దాటిపోతున్నా ఆమెజాడ లేదు! పాపం డాక్టరు స్వామి చీను చిటుక్కుమన్నా ఆమె వచ్చినట్లే అని ఎదురు చూచింది

చీకటిపడిన తరువాత ఆయన పేపర్లన్నిటినీ పద్దుకొని - గదితలుపు లేసి-పార్కు వైపు బయలు దేరివెళ్లాడు ఆమె కోసం దారిపొడుగునా ఆయనకళ్లు వెతుకుతూనే ఉన్నాయి ఆమె రాని లోపం ఎంతైనా ఆయనకు తోచింది. మనసంతా ఆదో మాదిరిగా అయిపోయింది అవ్యక్తమైన బాధ ఏదో ఆయనను బాధించటం మొదలు పెట్టింది

రాత్రి తొమ్మిదిగంటలవరకూ లాకుమీద ఒరిగి - చివరకు గది చేరుకున్నాడు ఆరాత్రి ఆయనకు ఏపనీ చేయ బుద్ధి పుట్టలేదు

మరునాడు - మూడవనాడు కూడా ఆమె కనబడలేదు ఆయనకు మొదటి రోజున కలిగిన బాధ తరువాతి కలుగలేదు ఆమెను చూడగానే తనకు కలిగిన ఉబలాటం తనకు తెలిసినవారెవరికంటా బడలేదు ఇంకా బయం! కనుక దానిని అంతటితో విస్మరిద్దామనుకున్నాడు.

డాక్టరుస్వామి స్వస్థానం చేరుకున్న తరువాతి ఒకవారం పనిమీద వెళ్లాడు విరామసమయాన వెలిగిన దీపాల వెలుగులో మూసారులో కనబడిన ఆయన-ఆమె ఒక్కచోటనలో నే ఇద్దరు మగపిల్లలమధ్య కనబడ్డారు ఆయన తన కుటుంబాన్ని డాక్టరుస్వామికి పరిచయం చేశాడు డాక్టరుస్వామి పూర్వాపరాలను జ్ఞప్తికి తెచ్చుకొని వేలాది దీపాలు ఆరిపోయాయి.

ఆమె ఆయన భార్య!

ఆ పిలలు ఎప్పుడో ఒకసారి తన దగ్గరికి వస్తే బాగా చివాట్లు పెడిపించవ జ్ఞాపకమున్నది డాక్టరుస్వామికి తాను నిర్యోగనూటస్థుడని తెలిసి ఆ దంపతులు చేసిన పనా ఇది! తాను పడిన జాగ్రత్తకొద్దీ పంతియం కలగలేదు గాని-ఇప్పుడాలోచించిచూస్తే రెండు పేపర్లలో ప్రతిప్రశ్నకూ X వేసి మార్కులను కలిపింది తానుకాదు! ఆనాడు ఆ దంపతు లిద్దరూ ఒకరు గదిలో-ఒకరు బయటా ఉండి-ఎంత నాటకమాడారు!

అదంతా తెలిసుకొన్న తరువాతి ఆయనకు ఒక్కనిమిషమైనా అక్కడ ఉండ బుద్ధిపుట్టలేదు నివాసం లేచిథియేటరువదలి వెళ్లిపోయాడు

విశ్వసాహిత్యంలో కవిత

(2-వ పేజీ తరువాయి)

సోపానత్వం కురు మణి
కటారోహణా యాగ్రయాయ్యా"

పార్వతీ శంకరుల లాకకంటే మొదలే పరుగెత్తి నీవు నీశరీరాన్ని మెట్లుగా మలచమనడానికి "అగ్రయాయోశబ్దం చిత్రంగా వాడినాడు మహాకవి

మహాకవుల కర్మహృదయం

మహాకవుల కర్మహృదయం వారి రచనల్లో అడుగడుగునా కనపడుతుంది షేక్స్పియర్ మహాకవి తన హేమెట్ నాటకంలోని తృతీయాంక ప్రథమ రంగంలో ఒక ఖిల్లాగదిలో రాజును, పోలోనియస్‌ను చాటుగా వుంచి హేమ్లెట్‌ని ప్రవేశపెడతాడు హేమ్లెట్ స్వగతాలు మన హృదయాల్లో దాగిన సత్యాలు "హేమ్లెట్—"వుండడమూ, వుండకపోవడమూ! ఇదే సమస్య దురదృష్టసంకల్పించిన కష్టాల్ని సహిస్తూ లొంగి పడివుండడమా! లేక ఈ ఇబ్బందుల్ని ఎదిరించి వాటిని తుదుముయాలు చేయడమా!" జీవితంలోని కష్టాల్ని ఎదిరించడం సహితం మంచిదా కాదా, అని సహిస్తూ పడివుండడమే 'హుందా' తనమేమో అని హామ్యుడు ఆలోచించలేదు. ఇదిఅత్యున్నత నవనీత కోమల హృదయం నుండి రావలసిన మాటలు.

కవిత్వం నాటకంలో నే పరిపాకం పొందుతుం దంటారు పెద్దలు అందుకే మేమో కాళిదాసు, భవభూతి షేక్స్పియర్ మొదలైన మహాకవులు నాటకాల్లో తమ ప్రతిభనంతా కేంద్రీకరించారు. అయితే కవుల్లో వివిధమతాలున్నై నాటకం రాయడంలో కడు నిపుణుడు అని ప్రశస్తిగార్జించిన షేక్స్పియర్ను వాల్టేర్, పోప్‌వంటి మహాకవులు దుయ్యబట్టినారు. వాల్టేర్ షేక్స్పియర్ను గూర్చి ఇలాఅన్నాడు

"షేక్స్పియరు 'ట్రాజడీ' లనబడే పెద్ద గారడీలను చేసి తమ పాకల్పించాడు నిజంఆలోచిస్తే అతని కవిత్వం అంతా తాగుడుతో మత్తెక్కిన ఒక కృష్ణరాయలు మొరటు పద్దెనాని స్వప్నాలు మాత్రమే"

విఖ్యాత ఆంగ్లమహాకవి అలెగ్జాండర్ పోప్ ఇలాఅన్నాడు

"షేక్స్పియరు వ్యాపారస్తుల్ని, ఇతిరయజమానుల్ని సంతోషపెట్టాలనే దురుద్దేశంతో లొంగిపోయి తప్పుడు విషయాలను, అబద్ధాల సంఘటనలను పట్టి కొంగవూహాలను గ్రంథస్థం చేశాడు అతని రచనలంతా కడు తిక్కపరకం మనుషుల్ని సంతోషపెట్టడంలో మునిగినింది"

షేక్స్పియర్ కవిత్వం అసలు కవిత్వమే కాదన్నాడు రైమర్ దిజ్నాగుడు కాళిదాసు రచించిన మేఘసందేశం రామాయణంలోని హనుమత్ సందేశానికి 'శుద్ధపనకలు' అన్నాడు మనం అనలేం సుమా!

కవిత్వంలో భిన్న భిన్నమతాలు వుండబట్టే విమర్శలకు ప్రతివిమర్శలకు పాత్రమై రకికుల హృదయాలను అంటిపట్టుకుని యుగయుగాలు సజీవంగా అమరమై విలసిలుతున్నది "ఖిలము కాకుండనది ఒక్క కృతి" అన్నాడు కృష్ణరాయలు

వారఫలాలు

శ్రీ రావినూతల ఆంజనేయులు

జనవరి 11 వ తేదీ మొదలు 17-వ తేదీ వరకు

గ్రహ స్థితి

రవి 13 వరకు బుధునితో (ధనుస్సు) తరువాత రాహువుతో (మకరం) కుజ శుక్రులు (కుంభం) గురువు (మేషం) శని (తులు) చంద్రుడు (తులు, వృశ్చిక, ధనుర్మకర కుంభములలో

రాశ్యంతర గ్రహయోగములు

13 బుధ కుజ 14 కుజ గురు 15 శుక్ర గురు (త్రిరేకాదశం) 14 బుధ గురు (నవపంచకం) 17 రవి శని (కేంద్రం) 17 మొదలు కుజ సూర్య కుజ శని శుక్ర సూర్య శుక్ర శని (అన్యోన్య వేధ)

మార్కెటు మార్పులు

వ్యాపార పరిస్థితులు అస్థిరంగా యుంటవి వెండి బంగారాలూ ఇనుములూ వాటాలూ తగ్గడం గమనించి కొనడం మంచిది ధాన్యములూ అమ్మి 16 వరకూ హెచ్చడం గమనించి అమ్మి స్వల్పలాభానికి 16 కొనడం లాభకరం

శుభ ముహూర్తములు

17 వ తేదీ శనివారం మాఘ శుక్ల తదియా లాత్రి వేకువన 5 గం 44 నిలకు ధనిష్ఠా నక్షత్రయుక్త ధనుర్లగ్నమున వివాహ గృహారంభ గృహ ప్రవేశములకు

మిలగ్న (రాశి) ఫలాలు

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1-వ పాదం)

ఈ వారంలో రవి 14 నుండి కుజ శుక్రులూ అనుకూలురు వ్యాపార యుద్యమ పరిస్థితులు యించుమించు గత వారంలోలాగే యుంటవి కారణంలేని ప్రయాణాలు చేస్తారు మాట పరుపలో యితరులకు లోబడడం కలుగుతుంది అయితే మాటా మర్యాదా నిలుపడానికి పెనగులాడడం మిత్రులకు సహాయపడడం కలుగుతుంది వారాంతానికి ఆర్థిక పరుబాట్లు కలుగుతవి. రావలసిన వారివద్దనుండీ కొంతకు కొంత వస్తుంది స్పెక్యులేషన్ (పేకాటలూ పందెములూ) వదలండి మీతత్వానికి యివి పరపడవు పెట్టుబడులూ పరిస్కారాలూ ఆస్తి మార్పులూ వారాంతంలో జరుపడం మంచిది

వృషభం (కృత్తిక, 2,3,4పాదాలు, రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

ఈ వారంలో శని బుధ కుజులు అనుకూలురు వ్యాపార యుద్యమ పరిస్థితులు 13 మధ్యాహ్నం వరకూ బాగా యుంటవి మొత్తంమీద కొద్దిని సాధింతడానికి పెద్ద శ్రమపడవలసియుంటుంది బంధు విలాసాలూ బంధువుల కారణంగా ఖర్చులు పెరుగుతవి భార్యా బిడ్డల ఆరోగ్యం సంతృప్తికరంగా యుండదు వ్యవహారాయకులకు కొంత అనుకూలకాలం వాటాలూ, వాయిదా వ్యాపారస్తులూ పనుకయుండడం మంచిది. సంఘ వ్యవహారాలు సామర్థ్యంతో జరుప కలుగుతారు ప్రయాణానికి నూతన యత్నానికి 11, 12, 13 అనుకూలం

మిథునం (మృగశిర 3, 4, పాదాలు ఆర్ద్ర పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో గురు శుక్ర శనులు అనుకూలురు ఆరోగ్యం గతవారంలాగే యుంటుంది కుటుంబంలో అనుకూల మార్పులు అగపడుతవి కాని సంఘపరిస్థితులు తృప్తిని కలిగించవు పరిపడనివారిని చూచి తెలవంచి పోవలసియుంటుంది వారాంతంలో మనస్సునకు సంచలాన్ని కలిగించేవార్తలు వింటారు పెద్దవయస్సువారికి పరముల బలహీనతా-అజీర్తి మొదలగువానితో బాధ కలుగుతుంది వృత్తిలో పేరు ప్రతిష్ఠలు తిన్నగా తవి దేనిలోనూ పట్టుదల మొండితనం పద్దు ప్రయాణం 11, 12 18 ల్లోనూ పరిస్కారాలు 14, 15 ల్లోనూ జరుపడం మంచిది

కర్కాటకం (పునర్వసు 4 వ పాదం పుష్యమి, ఆశ్లేష)

ఈ వారంలో శుక్రుడూ బుధుడూ 18 వరకు రవి అనుకూలురు. ఆరోగ్యం గతవారంలోకన్న మేలుగా యుంటుంది కుటుంబంలో ఆనారోగ్యాలు తగుతవి బంధువులు వస్తారు. వస్త్రాభరణాలూ-అలంకార వస్తువులు కొనడానికి ఖర్చులు చేస్తారు. వ్యాపార స్పెక్యులేషన్ల మూలాన యితివరలో ఏమైన మొరటు పద్దెనాని స్వప్నాలు మాత్రమే"

విఖ్యాత ఆంగ్లమహాకవి అలెగ్జాండర్ పోప్ ఇలాఅన్నాడు

"షేక్స్పియరు వ్యాపారస్తుల్ని, ఇతిరయజమానుల్ని సంతోషపెట్టాలనే దురుద్దేశంతో లొంగిపోయి తప్పుడు విషయాలను, అబద్ధాల సంఘటనలను పట్టి కొంగవూహాలను గ్రంథస్థం చేశాడు అతని రచనలంతా కడు తిక్కపరకం మనుషుల్ని సంతోషపెట్టడంలో మునిగినింది"

షేక్స్పియర్ కవిత్వం అసలు కవిత్వమే కాదన్నాడు రైమర్ దిజ్నాగుడు కాళిదాసు రచించిన మేఘసందేశం రామాయణంలోని హనుమత్ సందేశానికి 'శుద్ధపనకలు' అన్నాడు మనం అనలేం సుమా!

కవిత్వంలో భిన్న భిన్నమతాలు వుండబట్టే విమర్శలకు ప్రతివిమర్శలకు పాత్రమై రకికుల హృదయాలను అంటిపట్టుకుని యుగయుగాలు సజీవంగా అమరమై విలసిలుతున్నది "ఖిలము కాకుండనది ఒక్క కృతి" అన్నాడు కృష్ణరాయలు

లాభం మిగిలియుంటే దాచుకొనండి ఆస్తిమార్పులూ-పెట్టుబడులూ చిక్కులు కలగడంవల్ల ఆసుతవి ఉద్యోగవృత్తుల్లో కొంత అనుకూలత కలుగుతుంది

సింహం (మఘ, పుబ్బ, ఉత్తర 1 వ పాదం)

ఈవారంలో గురు శనులూ 14 నుండి రవి అనుకూలురు కొద్దిలోపాలూ-పొరపాట్లూయున్నా ఆరోగ్యం క్రమిణా కొంత మేలుపడుతుంది ఆర్థిక పరిస్థితులను ఎక్కువ చురుకుగలిగి పరిచూచుకుంటారు. కుటుంబంలోకూడా క్రమిణా అనుకూల పరిస్థితులు ఏర్పడుతవి పెట్టుబడులూ - స్పెక్యులేషన్ కొంతవరకు లాభింత కలవు ఉద్యోగనౌకరీల్లో శ్రద్ధ హెచ్చడమేకాకుండా పరివారంలో పలుకుబడి పెరుగుతుంది వారాంతంలో ప్రయాణం లాభకరం

కన్య (ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్తి 1, 2 పాదాలు)

ఈ వారంలో కుజ - బుధులు తిప్పచెప్పకోదగిన అనుకూలగ్రహం ఏమీ లేదు వీరివలకూడా సత్కార్యరూపంలో ఖర్చులూ-మనస్సునకు తాత్కాలిక విశ్రాంతి కలగడంతప్ప ఆర్థికంగా మేలు అగపడదు మీరు మనస్సును ఎంత ప్రశాంతంగా యుంచుదామంటే అంత మేలు కలుగుతుంది వృథా ఆలోచనలకూ, భయాలకూ లోనవుతారు అందువల్ల ఆరోగ్యభంగం వరముల బలహీనతా-మాంద్యం-ఏర్పడుతుంది ఏదో విధంగా డబ్బు సంపాదించవచ్చు అనే ఆలోచనలు వదలడం మంచిది

తుల (చిత్తి 3, 4 పాదాలు, స్వాతి విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో గురు - శుక్రులూ 18 వరకు రవి అనుకూలురు. మీరు కుటుంబంలోగానీ ఉద్యోగ వృత్తుల్లోకాని ఎంతో నిరోగ్యమాటంగా యుండే అంత మంచిది అందువల్ల తాత్కాలికంగా కొంతమందికి వ్యతిరేకులు కావచ్చు వ్యాపార వృత్తుల్లో అభివృద్ధికి ఆటంకాలు ఎక్కువ అయిన వారితో అభిప్రాయభేదాలు కలుగుతవి పరిపక్వంకాని ఆలోచనలూ, నిర్దయాలను కార్యరూపంతో యుంచడం అందువల్ల సందేహాలూ భయం కలగడం ఏర్పడుతుంది 13, 14, 15 ల్లో ప్రయాణం పరిస్కారాలూ మాతవయత్నం జరుపడం మంచిది

వృశ్చికం (విశాఖ 4 వ పాదం, అనూరాధ, జ్యేష)

ఈ వారంలో శుక్రుడూ 14 నుండి సూర్యుడూ అనుకూలురు. కుటుంబంలో భార్యాబిడ్డలకూ మీకూ ఆరోగ్యం తప్పగాయుండదు మీ ఆర్థిక ప్రయత్నాలు విఫలం అవుతవి మీరు యిదివరలో చేసిన మంచిపెద్దలు ఎదురుతిరిగి మేలో కీడో కలిగించకలవు గతవారంలో చేతికి అందినడబ్బు ఏమీ మిగలదు అయితే ఉద్యోగ నౌకర్లలో విశ్రాంతి, శుభ పుణ్యకార్యాల పేరుతో ఖర్చులూ బంధువులవల్ల సంతోషం మనస్సునకు విశ్రాంతీ పొందకలదు 16, 17 ల్లో ప్రయాణ పరిస్కారాలు మంచిది

ధనుస్సు (మూల, పూర్వాషాఢ ఉత్తరాషాఢ, 1 వ పాదం)

ఈ వారంలో కుజ గురు శుక్ర శనులు అనుకూలురు ఆరోగ్యం గతవారంలో లాగే యుంటుంది కుటుంబంలోని వారివల్లకానీ లేక దూరంలో యుండే ఆత్మీయులైన బంధు మిత్రులను గురించి కాని మనస్సునకు కొంత ఆందోళన కలుగుతుంది క్రమబలం మేలుగా అగపడినా కలిగే మేలు ఏమీ యుండదు లాభంలేని ప్రయాణాలు చేస్తారు హఠాత్తుగా పొరపాట్లూ అజాగ్రత్తలకు లోనవుతారు. ప్రయాణానికి నూతన యత్నానికి 14, 15 అనుకూలం

మకరం (ఉత్తరాషాఢ, 2, 3, 4 పాదాలు శ్రవణం ధనిష్ఠ 1, 2, పాదాలు)

ఈ వారంలో చెప్పకోతగిన అనుకూలగ్రహం ఏమీలేదు. శుక్రుడుండినా కుజుని వెనుక ప్రయాణం శుభాన్ని కలిగించదు ఆలోచనలు మనస్సును తిన్నగా యుంచవు. సంఘంలో మర్యాద తగ్గకుండేమీనాకే సందేహాలు కలుగుతవి కుటుంబంలో పరిస్థితులు కూడా అంతతగ్గా యుండదు పలు మారు డబ్బు సంచి తెరుచుకొనడం జరుగుతుంది ఓర్పు సహనం మాపడం అవసరం ప్రయాణ పరిస్కారాలు పై వారానికి మార్చుకొనండి.

కుంభం (ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో బుధుడూ 18 వరకు రవి అనుకూలురు ఈ స్వల్ప గ్రహబలంతో మీరు పెద్ద ఆలోచనలు చేసి భంగపడడమే మిగులుతుంది ఆరోగ్యం గతవారంలోకన్నా మేలుగా యుంటుంది ఖర్చులు పద్దుకొనలేకపోతారు. ఎదుటివారికి జవాబుచెప్పడం ఏలాగా అని యోచన పేస్తారు. అప్పుచేయలేకపోవడం కలుగుతుంది. కుటుంబంలో భార్యా బిడ్డలు అసంతృప్తికి లోనవుతారు. 13, 14, 16 ప్రయాణం పరిస్కారాలు జరుపకచ్చు

మీనం (పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

ఈ వారంలో రవి బుధ శుక్ర గురువులు అనుకూలురు. పరిస్థితులు క్రమిణా గతవారంలోకన్నా మేలుగా యుంటవి శుభ పుణ్యకార్యాలు నిర్ణయం ప్రకారం జరుపకలుగుతారు. వ్యాపారవృత్తుల్లో అనుకూలమార్పులు కలుగుతవి కుటుంబ పరిస్థితుల్లో కొన్ని చిక్కులువచ్చి యత్నకార్యాల ఉత్సాహంతో జరుపకలుగుతారు. ప్రయాణం అనుకున్నవిధంగా జరుగదు కళాసంబంధమైన విద్యావృత్తుల అభివృద్ధిపొందకలవు సంఘంలో పేరు కలుగుతుంది 15, 16, 17 ప్రయాణం పరిస్కారాలూ జరుపడం మంచిది

క్రొత్త వక్ష పత్రిక

గుంటూరు, జనవరి 5 వగారా అనే క్రొత్త తెలుగు పక్ష పత్రిక శ్రీ వి శ్రీకృష్ణగారి సంపాదకత్వాన త్వరలో వెలువడుతోంది మొదటి సంచిక జనవరి 26 వ రానున్నది

ఎంపైర్ ఆఫ్ ఇండియా లైఫ్ అస్యూరెన్సు కంపెనీ, లి॥
హెడ్ ఆఫీసు : బొంబాయి స్థాపితము 1897
31—12—1951 తేదీన ఆర్థికస్థితి వివరముప్రకారం రు 10/-లన్నీ ఎండోమెంటులకు రు 8/-లన్నీ బోనస్ తీర్మానించబడినది
1 కంబాల శ్రీ కాకుళం, 2. బరాల & తూర్పు గోదావరి; 3. కర్నూలు గుంటూరు జిల్లాల యజమానులు ఇన్‌స్పెక్టర్ ఉద్యోగస్థులకు, అనాథవము, తల్లిదండ్రులు గతించిన కుటుంబములకు చెందిన వారినుండి దరఖాస్తులు కోరబడుచున్నవి మీ దరఖాస్తులను క్రింది అడ్రెసుకు పంపండి. బ్రాంచి సెక్రటరీ
పోస్టు బాక్సు నెం 82, కాకినాడ.

ఆంధ్రదేశ